TIMES OF VARTHA (12-08-2025)_times of varha main (13-2).qxd 8/12/2025 6:38 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 12 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 13 పేజీలు 08 వెల : 6/-


## పాత పద్ధతిలోనే పది పరీక్షలు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్రంలో పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని నిర్ణయించింది. పదో తరగతి పరీక్ష ల్లో 80 శాతం ఎక్స్టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా.. లేవా..? అనే అంశం పై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న విషయం తె లిసిందే. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ నిర్ణ యం కోసం ఎదురుచూశారు. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి, ఆ తర్వాత సవరించింది. గత విద్యాసంవత్సరానికి కూడా పాత పద్ధతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అయితే 202526 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్నల్ మార్కుల విధానం రద్దు చేసి, 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్సిఇఆర్టి) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. విద్యాహక్కు చట్టం- 2005 ప్రకారం పాఠశాల విద్యలో నిరంతర మూల్యాంకన విధానాన్ని ప్రభుత్వం 2011 నుంచి అమలు చేస్తుంది.ఆరు నుంచి పదో తరగతి వరకు ఆరు సబ్జెక్టుల్లో ఇంటర్నల్ పరీక్షలకు 20 చొప్పున మార్కులు కేటాయిస్తున్నారు. అంటే ప్రాజెక్టు, రాత పని, యూనిట్ పరీక్షలు వంటివి పరిగణనలోకి తీసుకుంటారు. మిగిలిన 80 మార్కులకు సబ్జెక్టులలో ప్రశ్నలు ఇచ్చి రాత పరీక్షలు నిర్వహిస్తారు.

మిగతా 6లో..



## మేం చేసిన అప్పులు 3.5లక్షల కోట్లే

- ఎన్నికల సమయంలో రూ.8లక్షల కోట్లు అంటూ గాయిగాయి చేసిన కాంగ్రెస్ నాయకులు రేవంత్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు
- అవాస్తవాలని పార్లమెంట్‌సాక్షిగా బయటపడింది చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించాం
- అప్పులు 3.5లక్షల కోట్లయితే ఆస్తులను 4.15లక్షల కోట్లకు చేర్చాం
- అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
కెసిఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నా రు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆరోపిస్తున్నట్టుగా త మ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చే సిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలన్న సంగతి పార్లమెంట్‌లో సోమవారం నిరూపించబడిందని చెప్పా రు. గత ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వా న్ని అప్రతిష్టపాలు చేయడానికి రూ.8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తరువాత అంటే 2024 మార్చి 31 నాటికి రాష్ట్ర అప్పు రూ. 3,50, 520.39 కోట్లు మాత్రమే అని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని కెటిఆర్ తెలిపారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు

మిగతా 6లో..

## ఢిల్లీలో సర్‌పై సమరం

- బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఢిల్లీ వీధుల్లో విపక్షాల నిరసనల హోరు
- ప్రజాప్రతినిధులు రాహుల్, ప్రియాంక సహా పలువురు ఎంపిలను అదుపులోకి..
- ఇది రాజకీయ పోరు కాదు.. రాజ్యాంగ పరిరక్షణకే నిరసన యాత్ర : రాహుల్



**న్యూఢిల్లీ:** బీహార్ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) వివాదం ప్రతిపక్షాల నిరసనలతో దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం ఉద్రిక్తతకు దారితీసింది. ఇం తవరకూ విపక్షాలు కాంగ్రెస్ నాయకత్వంలో సర్‌పై పార్లమెంట్‌లో, ఆవరణలో నిరసన హోరు సాగించాయి. ఇప్పుడు ఎన్నికల సంఘం కార్యాలయం వరకూ సాగిన విపక్షాల ప్రదర్శన వేడిని రగిలించింది. నిబంధనలనకు విరుద్ధంగా ప్రతిపక్షాల మార్చ్ ఉ ందని పేర్కొంటూ మా ర్గమధ్యంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. బారికేడ్లు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ దశ లో ప్రదర్శనకు సారథ్యం వహిస్తున్న ప్రతిపక్ష నేత రా హుల్ గాంధీని, ప్రియాంకను, మల్లిఖార్జున ఖర్గేను ఇతర విపక్ష అగ్రనేతలను పోలీసు బలగాలు అడ్డగించి అదుపులోకి తీసుకున్నాయి. రాహుల్ ఇతరులు ప్రతిఘటిస్తుండగానే వారిని పోలీసు వాహనాలలోకి ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించారు. దీనితో కార్యకర్తలు ఇతర నేతల నుంచి నిరసనలు, నినాదాలు హోరెత్తాయి. తీవ్రస్థాయి ఉ త్కంఠనడుమ ఈ ఘట్టాలు చోటుచేసుకున్నాయి. పార్లమెంట్ హౌస్ నుంచి ఎన్నికల సంఘం కా ర్యాలయం వరకూ ప్రతిపక్షాలు ప్రదర్శన చేపట్టాయి. అంతకు ముందు పార్లమెంట్‌లో సర్‌కు వ్యతిరేకంగా నిరసనలు గందరగోళం మధ్య సభా కార్యక్రమాలు కుంటుతూ సాగాయి. తాము దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు బయలుదేరామని, ఇది రాజకీయ పోరు కాదని పోలీసులు నిర్బంధించిన తరువాత జీపులో రాహుల్ గాంధీ తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ పార్టీలకు అతీతంగా సాగుతుందని చెప్పారు. ఈ నిరసనలు ఆగబోవని ప్రకటించారు. ఒక వ్యక్తి ఒక ఓటు కోసం ప్రతిపక్షాలు ముందుకు వెళ్లుతాయన్నారు. తమ ప్రశ్నలకు ప్రభుత్వం కానీ ఇసి కానీ జవాబు ఇవ్వలేదు. ఎందుకంటే తమ ప్రశ్నలు నిజాయితీతో వాస్తవికతతో ఉన్నాయని రాహుల్ చెప్పారు. సత్యం ముందు వక్రీకరణలకు మాట చెల్లనేరదన్నారు. ప్రజల ఓటు హక్కు రక్షణకు తాము ఉ ద్యమిస్తున్నామని ఖర్గే చెప్పారు. బిజెపి కుట్రలను ఇండియా కూటమి వెలుగులోకి తీసుకువస్తుంన్నారు. ఈ దశలో వారిని ముందుగా పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు ఠాణాకు తీసుకువెళ్లారు. కొద్ది సేపటి తరువాత విడిచిపెట్టారు. మార్చ్ దశలో బారికేడ్లను ఛేదించుకుంటూ కొందరు మహిళా ఎంపిలు ఇతరులు ముందుకు సాగారు.ఈ క్రమంలో చీర ధరించి ఉన్న టిఎంసి ఎంపి మహువా మొయిత్రా , కాంగ్రెస్ ఎంపి సంజనా జాతవ్, జ్యోతిమణి బారికేడ్లపైకి ఎక్కారు, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలకు దిగారు. ఈ దశలో వారిలో కొందరు సొమ్మసిల్లి పొయ్యారు. సమాజ్ వాది పార్టీ ఎంపి అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకారు. ఆయనను ఇతరులు అనుసరించారు. ఈ దశలో అఖిలేష్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం అన్ని పరిమితులు దాటిందని, దీనిని ప్రజల దృష్టికి తీసుకువచ్చేందుకు తాము బారికేడ్లు దూకామని తెలిపారు. తనను ముందుగా పోలీసు జీపు ఎక్కించి తరువాత బస్సులో తీసుకువెళ్లారని ఈ దశలో రాహుల్ తెలిపారు. ఇప్పుడు జరిగింది జరుగుతున్నేది పూర్తి స్థాయి ఓట్ల చోరీ అని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. మార్చ్‌లో ఎన్‌సిపి నేత శరద్ పవార్, డిఎంకె ఎంపి టిఆర్ బాలు, ఎస్ఎస్ యుబిటి ఎంపి సంజయ్ రౌత్, టిఎంసి నేతలు , వీరికి ముందుగా ప్రియాంక , అఖిలేష్ యాదవ్ , ఆర్జేడీ ఇతర పార్టీల ఎంపిలు కదిలారు. ఇండియా కూటమి సంఘటితం ఈ దశలో స్పష్టం అయింది.

### సంతకంతో అఫిడవిట్ ఇస్తా: రాహుల్

తాను త్వరలోనే మొత్తం దేశానికి సంబంధించి ఎన్నికల ఓట్ల చౌర్యంపై కీలక వివరాలు వెలుగులోకి తీసుకువస్తానని రాహుల్ గాంధీ తెలిపారు. ఎన్నికల సంఘం తన నుంచి అఫిడవిట్ అడుగుతోంది. చెప్పినట్లుగానే తన ఆరోపణలతో, అక్రమాలపై తగు సాక్షాధారాలతో పూర్తి స్థాయిలోనే ఎన్నికల సంఘానికి అఫిడవిట్ అందిస్తామని తెలిపారు. ఇప్పుడు కర్నాటకలో బెంగళూరు సెంట్రల్ ఎంపి స్థానం అక్రమాలు ఇచ్చాం. ఇకపై దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో , మొత్తం మీద జరిగిన అధికారిక రిగ్గింగ్ వివరాలు ప్రజల ముందుకు తీసుకువస్తామన్నారు. అక్రమాలపై తన శాంపుల్ డేటా తన వ్యక్తిగతం కాదని, అందుకే సంతకం చేయలేదన్నారు.

## ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా దద్దరిల్లిన పార్లమెంట్

### ప్రతిపక్షం లేని సమయంలో రెండు బిల్లులు ఆమోదించుకున్న ప్రభుత్వం



న్యూఢిల్లీ : బీహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ ఉభయసభల్లో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో ఉభయ సభలు ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడ్డాయి. అనంతరం ప్రతిపక్షాలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ప్రదర్శన చేపట్టడం, ప్రతిపక్ష ఎంపీలు అరెస్టు అయ్యాక తిరిగి సభలు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో ప్రభుత్వం నేషనల్ డోపింగ్ బిల్, ఆదాయ పన్ను బిల్లుల్ని ఆమోదించుకుంది. సోమవారం లోక్‌సభను స్పీకర్ ఓంబిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఓటు చోరీ ఆపాలని పెద్దపెట్టున నినాదాల హోరెత్తించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. ఇటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సభ్యులు లేవనెత్తిన అత్యవసర అంశాలను చర్చించాలని రూల్ 267 కింద ఇచ్చిన 29 నోటీసులను తిరస్కరించారు. పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడిన తరువాత ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీ చేపట్టారు. వారిని మార్గమధ్యంలోనే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. అయితే అరెస్టు అయిన ప్రతిపక్ష ఎంపీలు విడుదల కాకపోవడంతో వారు సభకు హాజరుకాలేకపోయారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు లేకుండానే సభను నిర్వహించారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రవేశపెట్టిన జాతీయ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లుల్ని ఆమోదించారు. అనంతరం ఆదాయపు పన్ను బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లును కూడా ఆమోదించుకున్నారు. ఈ లోపు ప్రతిపక్ష సభ్యులు విడుదల అయి సభకు చేరుకున్నారు. అనంతరం సభలో తమ ఆందోళనను కొనసాగించారు. ఆ వెంటనే సభను మంగళవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన గోవా అసెంబ్లీలో కొన్ని షెడ్యూల్డ్ తెగలకు (ఎస్‌టి) రిజర్వేషన్లు కల్పించే బిల్లు, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన మర్చంట్ షిప్పింగ్ బిల్లు ఆమోదించారు.



## ఎంపీల అరెస్టులు అప్రజాస్వామ్యం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
ప్రజాస్వామ్యం కోసం పోరాటం ప్రారంభించి, ప్రతి భారతీయుని ఓటుకున్న పవిత్ర శక్తి పునరుద్ధరణ కోసం నిలబడ్డ రాహుల్ గాంధీ గొంతుకను జైళ్లు నిర్బంధించలేవని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులను నిర్బంధించే దారుణమైన చర్యకు బీజేపీ పాల్పడిందని ఆయన పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
12-08-2025
2

## పలు కుటుంబాలను పరామర్శించిన బీపీ నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు సోదరుడు పిల్లలమర్రి వెంకటనారాయణ మరణంపై రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ సంతాపం తెలిపారు. వెంకటనారాయణ ముష్టి కుంట్ల గ్రామంలో మరణించారని తెలిసి, బీపీ నాయక్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెంకటనారాయణ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధమైన వీరాభిమాని అని, పార్టీ శ్రేయస్సును ఎల్లవేళలా కోరుకునే వ్యక్తి అని, చివరిసారిగా కూడా వంగవీడు భట్టి విక్రమార్క పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. ఇలాంటి పార్టీ శ్రేయోభిలాషిని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగేశ్వరరావు ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంతో ఉండాలని భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర బీజేపీ నాయకులు బోళ్ళ బిక్షపతి తండ్రి బోళ్ళ చిన్న లక్ష్మయ్య యాదవ్ 11వ రోజు దశదినకర్మ కార్యక్రమం ముస్టికుంట్లలో రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన బోళ్ళ బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ చిన్న లక్ష్మయ్య యాదవ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పరామర్శలో బోనకల్ శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాస్ గౌడ్, బోనకల్ గ్రామ శాఖా ప్రధాన కార్యదర్శి గుగులోతు వేణుగోపాల్, యువ నాయకులు మోర్ల వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్‌తో మహిళలు, పిల్లలకు భద్రత,భరోసా




- జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి
- మహిళల రక్షణే పోలీసుల బాధ్యత
- పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి తెలిపారు. సోమవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు పట్టణ పోలీస్ జిల్లా షీ టీం ఆద్వర్యంలో డ్రగ్స్, షీ టీం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. మహిళలు, యువతులు విద్యార్థినీలను వేధింపుల నుండి రక్షించేందుకే షీ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్ స్టాప్ లు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో ఉంటూ, ఆకతాయిల ఆగడాలు అరికట్టడమే షీ టీమ్స్ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీలు చదువుపై దృష్టి సారించాలని వారి రక్షణ బాధ్యతను పోలీసులు తీసుకుంటారని తెలిపారు ఆపద సమయంలో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని షీ టీం సేవలను సద్దెను చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రావణ్, సతీష్, జ్యోతి, శ్రీలత, పట్టణ పోలీస్ సిబ్బంది, విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి సునీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

వర్ధన్నపేట,ఆగస్టు11,టైమ్స్ఆఫ్ వార్త:



జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసినట్లు పల్లె దవాఖాన వైద్యురాలు నేహా ఫాతిమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్లను పిల్లలకు అందించామన్నారు. శానిటేషన్, వ్యక్తిగత శుభ్రత, చేతులు కడగడం, పరి శుభ్రమైన ఆహారం, మంచినీరు వాడకం లాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్, ఉపాధ్యాయ బృందం రాజకుమారి, రహీం, శ్రీనివాస్, గాయాల సుమన్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు రోజుల్లో డి.ఎ.పీ. యూరియా ఉండవు

- భవిష్యత్‌లో నానో డీ.ఎ.పీ. నానో యూరియా వాడకాలపై ఏరువాక రైతులకు అవగాహన
- కోరమాండల్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజునాథ్, డాక్టర్ హరి

వర్ధన్నపేట,ఆగస్టు11,టైమ్స్ఆఫ్ వార్త:



రాబోవు రోజుల్లో డి.ఎ.పి., యూరియా అందుబాటులో ఉండవు. అందుకు ప్రత్యామ్నాయంగా ఏరువాక రైతులు నానో డీ.ఎ.పీ, నానో యూరియా లను వాడుకోవాలని కోరమాండల్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజునాథ్, డాక్టర్ హరి అగ్రానమిస్ట్ అన్నారు. సోమవారం దమ్మన్నపేట గ్రామంలో ఏరువాక రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో స్పందన సొసైటీ నిర్వాహకులు జనరల్ బాడీ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరమండల్ కంపెనీ ద్వారా విచ్చేసిన డాక్టర్ హరి అగ్రానమిస్ట్, డెవలప్మెంట్ ఆఫీసర్ ది మంజునాథ్ లు హాజరై, మాట్లాడుతూ.... డిఏపి, యూరియా, నానో యూరియాను వాడుకోవాల్సిన పద్ధతులను వివరించారు. అలాగే రాబోయే రోజులలో డిఏపి, యూరియా ఉండవని, మనమందరము నానో డిఏపి, నానో యూరియా వాడకాలను పెంపొందించుకోవాలని కోరారు. ఏదైనా వాడినప్పుడు మొక్కకు కొద్దిగా కొద్దిగా అప్లై చేయాలని, ఒక్కసారే ఎక్కువ మొత్తంలో వేయకూడదని, కాంప్లెక్స్ ఎరువులు ఎప్పుడైనా దుక్కిలో వేసుకోవాలని, కాంప్లెక్స్ ఎరువులను వాడకాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. మేనేజింగ్ డైరెక్టర్ చొప్పరి సోమయ్య మాట్లాడుతూ... మన సంఘంలో ఉన్న సభ్యులందరూ శాస్త్రవేత్తల సూచనల ప్రకారము వ్యవసాయం చేసుకోవాలని, మున్ముందు మనం కూడా ఎక్కువ రసాయనాలను వాడకుండా నాణ్యమైన పంటలను పండించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆళ్ళ చిన్న కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్స్, రైతులు పాల్గొన్నారు.

## చెరువుగా మారిన రిత్విక్ కాలనీ రోడ్డు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రిత్విక్ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణం కోసం మే చివర్లో శంకుస్థాపన చేసినా ఇప్పటివరకు పనులు పూర్తికావడం లేదు. ఫలితంగా రోడ్డంతా బురద మయమై, చిన్న వర్షానికే చెరువులా మారుతోంది. వర్షం తగ్గినా కూడా రోడ్డు మీదే నీరు నిలిచి ఉండటంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలన్నా, పెద్దలు బయట పనుల కోసం వెళ్లాలన్నాం నిల్వ నీటిలోంచి నడవాల్సిందే. బురదలో చిన్నారులు జారిపడే ఘటనలు జరుగుతున్నాయి. ఈ నిల్వ నీటితో దోమల ఉపద్రవం పెరిగి, డెంగ్యూ-మలేరియా వంటి జ్వరాల బారిన పడుతున్న వారు ఆసుపత్రుల పాలవుతున్నారు. “ఇక మేము భరించలేం వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలి” అంటూ కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

## చిన్న మండవలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం పరిధిలోని చిన్న మండవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మరిదు రామకృష్ణ మొచర్ల మాణిక్యమ్మ మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేయడం జరిగింది.. సందర్భంగా ఆయన ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి గృహం లేదనే మాటలేకుండా ఉండాలని నియోజకవర్గానికి 35,000 మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా మభ్యపెడితే ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరిగి దని అన్నారు... ఈ కార్యక్రమంలో మొచార్ల సిల్వా రాజు, మొచర్ల హరిబాబు,పర్చగని సతీశ్, పర్చగని సీతయ్య, మొగిలి వేంకటేశ్వర్లు, వల్లపట్ల రమేష్, కాసీమల ప్రకాశం , కాశిమల లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

### కలెక్టర్ ను వేడుకున్న రైతులు

పర్వతగిరి,ఆగస్టు11,టైమ్స్ ఆఫ్ వార్త:



వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే మట్టిరోడ్డుకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను మండల కేంద్రానికి చెందిన రైతులు వేడుకున్నారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళే బాటకు సి.సి రోడ్డు మంజూరు చేసి, నిధులు కేటాయించాలని ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించి వేడుకున్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ...వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం నుండి రోల్లకల్లు గ్రామానికి వెళ్లే బైపాస్ రోడ్డు నుండి వర్ధినేని కేశవరావు, కొల్లూరి నాగరాజు వ్యవసాయ క్షేత్రాల తూర్పు నుండి వెళ్లే మట్టి దారిని కొల్లూరు వీరయ్య వ్యవసాయ క్షేత్రం వరకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నామని రైతులు తెలిపారు. దాదాపు గత 50 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన మట్టి దారి వలన బురదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అప్పుడప్పుడు మా సొంత ఖర్చులతో మొరం పోసుకొని, బురద వల్ల కలిగే ప్రమాదాల నుండి తమను రక్షించుకుంటూ మట్టి దారిని వినియోగించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల సమయంలో వారి వ్యవసాయ క్షేత్రాలతో పాటు ఒంటరిగా ఉన్న గృహాలకు కూడా సిసి రోడ్లు వేసుకున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని పదుల సంఖ్యలో వెళ్లే రైతుల కోసం ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, వరి కోత మిషన్ వెళ్లడానికి దాదాపు 200 మీటర్లు గల మట్టి రోడ్డును, సీసీ రోడ్డుగా నిర్మించడానికి జిల్లా కలెక్టర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని రైతులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వర్ధినేని కేశవరావు, కొల్లూరి వీరయ్య, కొల్లూరి వెంకటమల్లు, కొల్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఉపాధ్యాయులను పూజించిన విద్యార్థులు
- గత స్మృతులు, జ్ఞాపకాలతో విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు
- విద్యార్థులను ఆశీర్వదించి, ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

వర్ధన్నపేట,ఆగష్టు11,టైమ్స్ఆఫ్ వార్త:





ఇంటర్ పూర్వ విద్యార్థులు ఇరవై సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న కళాశాలలో కలుసుకుని, గురువులను పూజించుకుని, సన్మానించుకుని ఆత్మీయ పలకరింపులతో ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని తక్షశిల జూనియర్ కళాశాల లో ఇంటర్ (2004-2006) సిఇసి గ్రూప్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా శాలువాలతో సత్కరించి, ఉపాధ్యాయుల దీవెలను పొందారు. విద్యార్థులు ఆహ్లాధ వాతావరణం లో ఉపాధ్యాయులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించడం పై ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిడి బుచ్చిపాల్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు ఓంకార చారి, సివిక్స్ అధ్యాపకులు ఐతా సుధాకర్, ఎకనామిక్స్అధ్యాపకులు వెంకన్న, విద్యార్థులు ఆరెల్లి నాగర్జున, కృష్ణ ప్రసాద్, గుడికందుల శ్యాం ప్రసాద్, నందనబోయిన ప్రవీణ్, అల్లాడికర్ణాకర్, ఓరుగంటి ప్రశాంత్, ఐలేష్, సీనపల్లి బిక్షపతి, పిడుగు రాజు, పెల్లి కుమారస్వామి, రంజిత్, సతీష్, మహేష్ తాళ్లపల్లి మౌనిక, కక్కర్ల సుహాసిని, బైరు స్వప్న, సరిత, శ్రీలత, నాగరాణి, సునీత, అనిత, ధనలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-08-2025)_times of varha main (13-2).qxd 8/12/2025 6:38 AM Page 3



# కేజీవీపీలో ఫంగల్ ఇన్ఫెక్షన్ సమస్యను పరిష్కరించాలి

**అధికారులు తక్షణమే కేజీబీవీ లను సందర్శించాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అభినవ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని జైపూర్, భీమారం కేజీబీవి పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థినీలు ఫంగల్ ఇన్ఫెక్షన్ల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఫంగల్ ఇన్ఫెక్షన్ సమస్యను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అభినవ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా కొంతమంది విద్యార్థినీలు ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో తీవ్రమైన నొప్పి, విపరీత మంట తట్టుకోలేక ఏడుస్తూ, ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కొంతమంది విద్యార్థినిల తల్లిదండ్రులు వైద్యం చేయించడానికి ప్రైవేట్ ఆసుపత్రి వెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, చికిత్స అనంతరం మరల హాస్టల్ కు వచ్చిన తర్వాత ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో ఎవరికి చెప్పాలో అర్థం కాక విద్యార్థినీలు సతమతమవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు సైతం ఈ సమస్య తలెత్తడంతో వారు చదువుపై దృష్టి పెట్టలేక పోతున్నారన్నారు. కేజిబివి లో రోజురోజుకి విద్యార్థినీలు చాలా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు కేజీబీవి లను సందర్శించి, విద్యార్థినీల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, ఇన్ఫెక్షన్ కి సంబంధించిన మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నస్పూర్ మండల కమిటీ నాయకులు హర్ష, ప్రదీప్, నిక్షిత లు పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సరిపడా మస్టర్లు ఇవ్వాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసిపి జివిఆర్ టెండర్ లో పనిచేస్తున్న బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల సరిపడే మాస్టర్లు నెలకు 26 మస్టర్ లు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఎస్సికేఎస్ ఆద్వర్యంలో సోమవారం ఎస్ఆర్పి ఓసిపిలో మస్టర్ పాయింట్ వద్ద బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ లతో ద్వార సమావేశం నిర్వహించారు. సందర్భంగా శ్రీనివాస్, రంజిత్ లు మాట్లాడుతూ, సింగరేణి మనుగడ కోసం తమ కుటుంబాలను పోషించగలిగే, ఉపాధినిచ్చే భూములను సైతం ఇస్తే, సింగరేణి యాజమాన్యం ఉపాధి పేరుతో కనీసం వారి కుటుంబాన పోషించుకోవడానికి సరిపడా కనీస మస్టర్లు ఇవ్వకపోవడం దారుణమని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి, బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 26 మస్టర్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి నెల మొదటి వారంలోనే వారికి వేతనాలు ఇవ్వాలని, పే సిప్ లు సైతం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సిఈయు శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఓసిపి పిట్ కమిటీ నాయకుడు శ్రీనివాస్, ఎస్సికేఎస్ శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి కాసీపేట రాజేశం, బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## షైన్ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని షైన్ హై స్కూల్ లో సోమవారం పిల్లలందరికి నులిపురుగుల నివారణకు ఆల్బెండాజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగింది.స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్ పద్మ ఈ కార్యక్రమం లో పిల్లలందరికి టాబ్లెట్స్ వేశారు...ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరం అని, పిల్లల్లో ఉదర సమస్యలు తొలగించడానికి సహాయపడుతుందని అన్నారు..ఈ కార్యక్రమం నిర్వహించిన ఆరోగ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, బోధనా సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణారావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మండల విద్యాశాఖ

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



ఇటీవల మృతి చెందిన వందనం గ్రామానికి చెందిన ఐఈ ఆర్టీ స్పెషల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన కవికొండల కృష్ణారావు కుటుంబానికి అండగా నిలిచిన మండల విద్యాశాఖ మరియు ఉపాధ్యాయ సంఘాలు అందరి తరపున ఆర్థిక సహాయం 54,000 రూపాయలు , మండల సిఆర్పిలు 4000/- రూపాయలు మొత్తం 58000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా కృష్ణారావు మంచితనం వారి సామాజిక స్పృహ, వారు చేసిన సేవలను చింతకాని మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు తెలియజేశారు. ఒక మంచి ఉద్యోగి అకాల మరణం , వారి కుటుంబ ఆర్థిక అవసరాల దృష్ట్యా ఈ చేతనైన చిరు సహాయం అందించ నైనదని తెలియజేశారు. కార్యక్రమంలో ఉదారపు నాగేశ్వరరావు , రాంబాబు, చెన్నకేశవరెడ్డి విజయభాస్కర్ , శివకుమార్, జమలయ్య, దస్లీ పాల్గొన్నారు.

## చింతకానిలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 11న చింతకాని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల తహశీల్దారు కరుణాకర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి డా. ఆల్తాఫ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు మ్రింగించారు. మండల వ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమం డా. ఆల్తాఫ్ ఆధ్వర్యంలో నలుగురు సూపర్వైజర్ల పర్యవేక్షణలో, అంగన్వాడి, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగింది. ఏవైనా కారణాల వల్ల మాత్రలు మ్రింగని వారికి ఈ నెల 18న 'మాప్-అప్' కార్యక్రమం ద్వారా మాత్రలు అందజేయనున్నారు. మొత్తం లక్ష్యం 6,790 మంది కాగా, ఈ రోజు వరకు 6,588 మందికి మాత్రలు ఇవ్వగా, 97% లక్ష్యం సాధించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రామారావు, హెడ్మాస్టర్ శర్మ, సూపర్వైజర్లు నాగేశ్వరరావు, రేచల్ రాణి, కృష్ణారావు, వీరేందర్, హేమలత, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్త కమల తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే పది పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)..

పదో తరగతిలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక శాతం విద్యార్థులకు 20కి 20 మార్కులు వేస్తున్నాయని, అదే సమయంలో ప్రభుత్వ బడుల విద్యార్థులు తక్కువ మార్కుల కారణంగా నష్టపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. దీంతో 202526 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్నల్ మార్కుల విధానం ఉండవని గత ఏడాది అక్టోబరు 28న విద్యాశాఖ స్పష్టం చేసింది. గత ఏడాది ఇచ్చినఉత్వర్వుల ప్రకారం ఈ సంవత్సరం నుంచి 100 మార్కులకు ప్రశ్నపత్రాలు రూపొందించడంపై కసరత్తు చేస్తుండగా ఇటీవల ఢిల్లీలో అన్ని రాష్ట్రాల విద్యాశాఖ అధికారులతో జరిగిన సమావేశంలో సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ తదితర బోర్డులతోపాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే పరీక్షల్లో అంతర్గత మార్కులు ఉన్నాయి కదా..? ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రకారం కూడా విద్యార్థులను పరీక్షల మార్కులతోనే అంచనా వేయవద్దని, 360 డిగ్రీల కోణంలో చూడాలని సూచించడంతో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సందిగ్ధంలో పడ్డారు.

## నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

●**ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం : మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాసీపేట్ మండలంలోని దేవాపూర్ గ్రామంలోని గొల్లవాడ, రాంపూర్ నందు పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమని తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు గుర్తింపు కార్డులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని తెలిపారు. మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామంలో సరైన ధృవపత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 45 ద్విచక్ర వాహనాలను గుర్తించి, వాటికి జరిమానా విధించి, సరి చేయించారు. అదేవిధంగా రెండు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో వైట్ షాప్ నిర్వహిస్తున్న వారిపై, అక్రమంగా గుడుంబా అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై ఎక్సైజ్ కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ ఏ గంగారాం, కాసీపేట ఎస్ఐ ఆంజనేయులు, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమతుల ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-



మండలంలోని గుడిపల్లి గ్రామ రైతులకు మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సోమవారం వరిలో సమతుల ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరిలో ఒక ఎకరానికి దమ్ములో ఒక బస్తా డిఏపి లేదా మూడు బస్తాల సింగల్ సూపర్ ఫాస్ఫాట్ తో కేవలం 15 కిలోల యూరియా,పోటాష్ ఎరువులు వేయాలని,రెండవ దఫా అనగా నాటు వేసిన 20 నుంచి 25 రోజులకు ముప్పై నుంచి నలబై కిలోల యూరియాతో పాటు మరొక 15 కిలోల పోటాష్ వేసినట్లైతే పిలకలు బాగా వచ్చి, పైరు ఏపుగా పెరిగి, రోగనిరోధక శక్తి బాగుగా ఉంటుందని తెలిపారు. చివరి దఫా అనగా చిరు పొట్ట దశలో 40 కిలోల యూరియాతో పాటు 20కిలోల పోటాష్ వేసుకున్నట్లైతే గింజ నాణ్యతతో పాటు గింజ బరువు కూడా అనుకున్నంతగా ఉంటుందని వివరించారు. అదే విదంగా బాస్వరం ఎరువులైనటువంటి డిఏపి, సింగల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులతో జింకు వంటి సూక్ష్మ పోషకాన్ని కలిపి వేయరాదని,మోతాదుకు మించి ఎరువుల వినియోగంతో నేల చౌడు బారుతుందని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో బస్వాపురం యూనియన్ బ్యాంకు జనసురక్షా ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని




రాఘవాపురంలో బస్వాపురం యూనియన్ బ్యాంకు ఇటీవల జనసురక్షా ప్రచారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ మేనేజర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, వాటి ప్రయోజనాలు అవి పొందడానికి అనుసరించవలసిన విధానాల గురించి ఆయన సవిస్తారంగా వివరించారు.పెన్షన్ పథకాలు, ఆరోగ్య బీమా, రైతుల కోసం అందిస్తున్న సబ్సిడీలు, మహిళా సంక్షేమ పథకాలు, విద్యా ప్రోత్సాహక పథకాలు వంటి అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు.ప్రాంతీయ మేనేజర్ అందరూ ఈ పథకాల గురించి సక్రమంగా తెలుసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రభుత్వ పథకాలపై విశేషమైన అవగాహన ఏర్పడింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన వంటి సామాజిక భద్రతా బీమాలు వివరించి, బ్యాంక్ ఖాతాతో కలిపి, ఆటో డెబిట్ సదుపాయాన్ని వినియోగించేలా అవగాహన కల్పించారు.అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్ పాల్గొన్నారు.

## నాగులవంచ రైల్వే స్టేషన్ మూసివేత నిర్ణయం వెనక్కి తీసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



77 ఏళ్ల చరిత్ర కలిగిన నాగులవంచ రైల్వే స్టేషన్‌ను మూసివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ స్టేషన్‌పై నాగులవంచ, పాతర్లపాడు, పొద్దుటూరు, రామాపురం, సీతంపేట, చిన్న మండవ, గోవిందపురం, లక్ష్మీపురం సహా 15 గ్రామాల ప్రజలు ఆధారపడి ప్రయాణిస్తున్నారు. రోడ్డు మార్గం సరిగా లేని కాలంలో విద్యార్థులు, కూలీలు విజయవాడ, భద్రాచలం, హైదరాబాద్ వంటి నగరాలకు ఈ స్టేషన్ ద్వారా వెళ్లేవారు. గత కొన్నేళ్లుగా మరమ్మత్తుల పేరుతో టికెట్ విక్రయాలు నిలిపివేయడంతో, ఇక్కడ ఎక్కిన ప్రయాణికులు మధిర లేదా ఖమ్మం స్టేషన్లలో టికెట్ చెకింగ్ సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా స్టేషన్ వినియోగం దాదాపు నిలిచిపోయింది. "స్టేషన్ మూసివేస్తే గ్రామాల రవాణా సౌకర్యం దెబ్బతింటుంది" అని 10 గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ మధిర నియోజకవర్గ అధ్యక్షులు శ్యాంసుందర్, పాతర్లపాడు మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, రైల్వే కాలనీ మాజీ సర్పంచ్ పరిటాల ఎల్లమంద, చింతకాని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోపూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
12-08-2025


# లాభాలు ప్రకటించి.. 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

### ఎస్సీఈయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసిపిలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐటియు నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన యూనియన్ మందమర్రి ఏరియా అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ లతో కలిసి హాజరై, నూతన యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ, సిఐటియు యూనియన్ ఐక్యత పోరాటం అనే నినాదం నుండి ఆవిర్భవించిందని, సమస్యలపై అవగాహన కల్పిస్తూ, సమస్యల పరిష్కారానికై అన్ని కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, యాజమాన్యం, ప్రభుత్వాలపై పోరాటం చేయడమే యూనియన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సింగరేణిలో గత ఆర్థిక సంవత్సరం గడిచి ఐదు నెలలు పూర్తి కావస్తున్న యాజమాన్యం సింగరేణికి వచ్చిన లాభాలు ప్రకటించకపోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితిపై కార్మికులలో అనుమానాలు రేకెత్తే అవకాశం ఉన్నదని తెలిపారు. వెంటనే సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంస్థ వచ్చిన లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరం అభివృద్ధి కోసం పక్కకు పెట్టిన నిధులతో ఎంత మేరకు అభివృద్ధి చేశారో కార్మికులకు వివరించాలన్నారు. సింగరేణి కార్మికులు మార్పు కావాలని కోరుకున్న గుర్తింపు సంఘం ఏఐటియుసి లాభాల ప్రకటనపై మీనమేషాలు లెక్కించడం ఎందుకని ప్రశ్నించారు. వెంటనే అన్ని కార్మిక సంఘాలతో ఐక్య పోరాటాలకు పిలుపునివ్వాలని సూచించారు. అనంతరం వాస్తవ లాభాలు ప్రకటించాలని కోరుతూ కార్మికులచే సంతకాల సేకరణ చేసి, అనంతరం ఓసిపి మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, శ్రీపతి బానేష్, కోన ఓదెలు, జగన్మోహన్ రెడ్డి, మేల్లం శ్రీధర్, సిరికొండ శ్రీనివాస్, మహేందర్, రాజేశం లు పాల్గొన్నారు.



# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత నల్లాల ఓదెలు సోమవారం పట్టణంలో పలువురిని పరామర్శించారు. సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వాసాల శంకర్ ఇటీవల అనారోగ్యానికి గురై, యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు శంకర్ నివాసానికి వెళ్లి, ఆయనను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ఒకటవ జోన్ కు చెందిన చిలుముల శ్రీనివాస్ (డిచ్ శ్రీను) తల్లి ఇటీవల మరణించగా, శ్రీనివాస్ కుటుంబసభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుంగపిండి శంకర్, ఆవునూరి పోశం, ఆసం కొమురన్న, ఈర్ల సర్జన్, శనిగారపు కుమార్, సంగి రవి, వేల్పుల రవి, నర్సింగరావు లు పాల్గొన్నారు.

# మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలో ఆగస్టు 12 నుండి ఆగస్టు 20 వరకు ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో నిర్వహించబోయే మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను విజయవంతం చేయాలని జిఎం జి దేవేందర్ కోరారు. సోమవారం ఏరియాలోని జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జిఎం జి దేవేందర్ అధ్యక్షతన మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాల గురించి సంబంధిత హెచ్వోడీ లు, యూనియన్ నాయకుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో సమావేశం నిర్వహించి, కార్యక్రమం వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో 2024-25 సంవత్సరంలో సింగరేణి సాధించిన అంశాలు, 2025-26 సంవత్సరంలో సింగరేణి లక్ష్యాలు, సాధించిన వివరాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉద్యోగుల హాజరు, సింగరేణిలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, సింగరేణి భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి ఏం చేయాలి తదితర అంశాల గురించి సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ శంకర్, ఏరియా హెచ్వోడి లు, అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన చింతం నారాయణ తనకు బట్వాన్ పల్లి శివారులో గల భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీకి చెందిన దుర్గం భాగ్య దినసరి కూలీ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మాల మహానాడు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ ప్రతినిధులు తమ దరఖాస్తులో శ్రీరాంపూర్ ప్రాంతంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని 10, 28 వార్డులో గల మారుతీ నగర్ రోడ్ నెంబర్ 2 కాలనీవాసులు తమ ప్రాంతంలో గల హనుమాన్ మందిర్ వెనుక నాలా వంకరగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని, నాలాను ఎలాంటి వంకలు లేకుండా సరిచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన కోట మల్లయ్య తాను గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇల్లు వేరొకరి పేరిట మార్పు జరిగిందని, ఈ విషయమై తగు విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం ఆర్కె 6, కృష్ణ కాలనీకి చెందిన హరీష్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె 6 లో గల సి టైప్ క్వార్టర్లకు సంబంధించి మురుగునీటి సెప్టిక్ ట్యాంక్ పగిలిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యూ) ప్రతినిధి సికిందర్ తన దరఖాస్తులో చెన్నూరు లో షెడ్యూల్డ్ కులాల కళాశాల, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజశేఖర్ దివ్యాంగుడు అయిన తాను ఇంటర్ పూర్తి చేసి ఎంఎల్టి 1 సంవత్సరం శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



గత ఆర్థిక సంవత్సరం 2024-25 గడిచి నాలుగు నెలలు గడిచిన సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ సింగరేణికి వచ్చినా లాభాలను కనీసం ప్రకటించకపోవడం సరికాదని, వెంటనే సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి డిమాండ్. సింగరేణికి వచ్చిన లాభాలు వెంటనే తెలియజేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులచే సంతకాల సేకరణ నిర్వహించి, అనంతరం ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ ప్రసన్న కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఇప్పటికే గత సంవత్సరం సాధించిన లాభాలు ప్రకటించాల్సి ఉండగా యాజమాన్యం మొండి వైఖరి ప్రదర్శిస్తూ, లాభాల ప్రకటన చేయకుండా ఉండడం సరైనది కాదని తెలిపారు. ఈ విషయంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ లాభాలు అడగక్కుండానే కేవలం 35 శాతం లాభాల వాటా కావాలని అడగడం సరైన విధానం కాదని సూచించారు. ముందుగా సింగరేణికి వచ్చిన లాభాలు ప్రకటించిన, ఆతర్వాత అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గత సంవత్సరం లాభాల ప్రకటనలో తీవ్ర గందరగోళం ఏర్పడిందని, దీనిపై కార్మికుల గుర్రుగా ఉన్నారని, వెంటనే సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, ఆర్థిక పరిస్థితిని కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యూనియన్ పిట్ కార్యదర్శి పసుపునూటి శ్రీకాంత్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, నాయకులు జోరుక వెంకటేష్, నాగవల్లి శ్రీధర్, రంజిత్ లు పాల్గొన్నారు.

# కేయూ ఓపెన్ పీజీ, డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తుకు గడువు పెంపు

### సెప్టెంబర్ 10 వరకు దరఖాస్తు చేసుకోవాలి

### బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య (ఎస్డిఎల్సిఈ) పిజి, డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవడానికి గడువును సెప్టెంబర్ 10 వరకు పొడిగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 లో పీజీ, డిగ్రీ చేసేందుకుగాను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏలో అన్ని సబ్జెక్టులలో, ఎంకామ్ చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఓపెన్ డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయన్నారు. దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీజీ చేసేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-770 ద్వారా, డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-043 ద్వారా ఆన్లైన్ లో %షషష.ంశ్రీ-ఎవనిబ.ఎశీ.ఱఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని, ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జతచేసి, 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్లో అడ్మిషన్ అప్లికేషన్ ఫామ్స్ నింపి అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9959269975 లో సంప్రదించాలని సూచించారు.

# మేం చేసిన అప్పులు 3.5లక్షల కోట్లే

(మొదటి పేజీ తరువాయి)..

ఉపయోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందని చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థతతోనే రాష్ట్రం వేగంగా పురోగమించిందని స్పష్టం చేశారు.

అప్పుల కంటే ఆస్తుల విలువ ఎక్కువ : బిఆర్ఎస్ ప్రభుత్వం తెలివిగా ఆర్థిక నిర్వహణ చేసిన సంగతి కేంద్రం ఇచ్చిన నివేదికతో తెలుస్తుందని కెటిఆర్ చెప్పారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అప్పులు రూ. 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ రూ. 4,15,099.69 కోట్లుగా ఉందని వివరించారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 64,579 కోట్లు ఎక్కువగా ఉందని తెలిపారు. గత ఆరు ఆర్థిక సంవత్సరాలుగా (2018 -19 నుండి 2023 %24 వరకు) ప్రతి ఏటా తెలంగాణ అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 50 వేల కోట్లకు పైగా పెరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వ సమర్థతకు ఈ గణాంకాలే నిదర్శనమని వ్యాఖ్యానించారు.

అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు : బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తుందని ఆరోపించిన రేవంత్ రెడ్డి, తాను ముఖ్యమంత్రి అయిన మరు క్షణం నుంచే విపరీతంగా అప్పులు చేస్తున్నారని కెటిఆర్ ఆరోపించారు.

# నులిపురుగుల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఉప వైద్యాధికారి డాక్టర్ అనిత లతో కలిసి హాజరై, విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నులిపురుగులను నిర్మూలించి, పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 58 వేల 480 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 930 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లలను పోషణ మెరుగుపడుతుందని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని వివరించారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని, 1-3 వయస్సుగల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం, బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత, ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
12-08-2025
5

# యూరియా ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియా ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన- పట్టు పరిశ్రమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కృత్రిమ కొరత సృష్టించడం, యూరియాను ప్రక్క దారి పట్టించడం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి సంవత్సరం జిల్లాలో చేస్తున్న పత్తి సాగు విస్తీర్ణానికి అనుగుణంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, అంచనా పంట దిగుబడి కంటే కొనుగోలు అధికంగా జరుగుతుందని, ఈ క్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు పంట సాగు, దిగుబడి సంబంధించి రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆగస్టు 31 లోగా వరి ధాన్యం సాగు ప్రారంభించాలని, సాగు ప్రారంభం కాని పక్షంలో ఇతర పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పత్తి పంట సాగులో అంతర పంటగా మునగ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, మునగ అంతర పంట సాగుకు ఉపాధిహామీ పథకం క్రింద గుంతలు, మొక్కలు నాటడం, నీటి సరఫరాకు సంబంధించి నగదు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం 70 ఎకరాల నుండి 300 ఎకరాలకు పెరిగిందని, అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొక్కజొన్నతో పాటు కందులు, పెసర్లు, మినుముల పంట సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. ఆయిల్ పామ్ విస్తీర్ణంలో నమోదు చేసుకున్న విస్తీర్ణం కంటే సాగు విస్తీర్ణం తక్కువగా ఉందని, ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని, ఆర్ఓఎఫ్ఆర్ పోడు భూములలో ఆయిల్పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. వరి ధాన్యం పంట కోత నవంబర్ మొదటి వారం నుండి ప్రారంభించేందుకు అనుగుణంగా సాగు చేసేలా రైతులకు వివరించాలని, తద్వారా డిసెంబర్ నెలలో అకాల వర్షాల నుండి పంటను కాపాడుకునేందుకు వీలు ఉ ంటుందన్నారు. రైతు భీమా పథకంలో రైతుల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, రైతు భీమా లబ్ధిదారులకు జాతీయ కుటుంబ సంక్షేమ పథకం క్రింద 18 నుండి 50 సంవత్సరాల వయస్సు వరకు పరిహారం వస్తున్నందున, లబ్ధిదారులు సంబంధిత తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించి, దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్స్ సిఈఓ ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులు, మ్యాట్రిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెళ్లి పేరుతో మోసం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా వాడుకొని, మోసం చేసిన కేసులో ఎదునూరి సుధాకర్ కు సోమవారం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయమూర్తి కుమార్ వివేక్ రెండు సంవత్సరాల మూడు నెలల జైలు శిక్ష, 12000 రూపాయల జరిమానా విధించారు. పట్టణానికి చెందిన 22 ఏళ్ల ఎస్టీ లంబాడి యువతని సింగరేణిలో పనిచేస్తున్న ఎదునూరి సుధాకర్ ఆమె కులం గురించి తెలుసుకొ,ని 2016 నుంచి ప్రేమ పేరుతో పరిచయం పెంచుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, ఆమెను బలవంతంగా శారీరకంగా వాడుకున్నాడు. ఈ విషయం బాధితురాలు తన తల్లిదండ్రులకు తెలుపగా వారు సుధాకర్ నిలదీయడంతో, తన తల్లిదండ్రులను ఒప్పించి పెళ్లి చేసుకుంటానని సుధాకర్ వారిని సైతం నమ్మించాడు. కాగా కొద్దిరోజుల తర్వాత సుధాకర్ వేరే అమ్మాయితో పెళ్లి కుదిరినట్లు తెలుసుకున్న బాధితురాలు అతనిని ప్రశ్నించగా, ఎటువంటి సమాధానం ఇవ్వకుండా తప్పించుకు తిరుగసాగాడు. దీంతో బాధితురాలు సుధాకర్ పెళ్లి చేసుకోబోయే అమ్మాయి ఇంటికి వెళ్లి ,తన ప్రేమ గురించి చెప్పి, అన్యాయం చేయవద్దని వేడుకున్న, ఆమె వినకుండా సుధాకర్ ను వివాహం చేసుకుంది. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదు మేరకు డిసెంబర్ 20, 2020 లో అప్పటి పట్టణ ఎస్ఐ ఎల్ భూమేష్ కేసు నమోదు చేయగా, అప్పటి బెల్లంపెల్లి ఏసిపి ఎంఏ రెహమాన్ దర్యాప్తు చేసి, నిందితుడిపై సెక్షన్ 372(2)(ఎన్), 417, 420 ఐపిసి, సెక్షన్ 3(2)(వి) ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముస్కు రమణారెడ్డి 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి, నేరాన్ని నిరూపించారు. సాక్షుల వాంగ్మూలాలను, ఆధారాలను పరిశీలించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి, కుమార్ వివేక్ నిందితుడు ఎదునూరి సుధాకర్ కు శిక్షను ఖరారు చేస్తూ, సెక్షన్ 417 ఐపిసి కింద మూడు నెలలు సాధారణ జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానా, సెక్షన్ 420 ఐపిసి కింద 2 సంవత్సరాల జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమానా, జరిమానా కట్టని పక్షంలో అదనంగా మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును వెలువరించారు. ఈ కేసులో శిక్ష పడేటట్లు వ్యవహరించిన పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లైసెన్ అధికారి, సిడివో లను మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన చింతం నారాయణ తనకు బట్వాన్ పల్లి శివారులో గల భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీకి చెందిన దుర్గం భాగ్య దినసరి కూలీ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మాల మహానాడు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ ప్రతినిధులు తమ దరఖాస్తులో శ్రీరాంపూర్ ప్రాంతంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని 10, 28 వార్డులో గల మారుతీ నగర్ రోడ్ నెంబర్ 2 కాలనీవాసులు తమ ప్రాంతంలో గల హనుమాన్ మందిర్ వెనుక నాలా వంకరగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని, నాలాను ఎలాంటి వంకలు లేకుండా సరిచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన కోట మల్లయ్య తాను గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇల్లు వేరొకరి పేరిట మార్పు జరిగిందని, ఈ విషయమై తగు విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం ఆర్కె 6, కృష్ణ కాలనీకి చెందిన హరీష్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె 6 లో గల సి టైప్ క్వార్టర్లకు సంబంధించి మురుగునీటి సెప్టిక్ ట్యాంక్ పగిలిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు) ప్రతినిధి సికిందర్ తన దరఖాస్తులో చెన్నూరు లో షెడ్యూల్డ్ కులాల కళాశాల, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజశేఖర్ దివ్యాంగుడు అయిన తాను ఇంటర్ పూర్తి చేసి ఎంఎల్టి 1 సంవత్సరం శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యేతో సమావేశమైన గుంట శ్రీశైలం

**దాడి కేసులో సంబంధం లేని వ్యక్తుల పేర్లు తొలగించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం సోమవారం హైదరాబాద్ లో జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ, జిల్లాలోని నెన్నెల మండలం గంగారం గ్రామానికి చెందిన దురికి అనిల్ ఇటీవల పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోగా, అనిల్ కుటుంబ సభ్యులు అతని మరణానికి కారణమైన వ్యక్తి ఇంటి ముందు శవాన్ని పెట్టి, ఇంటిపై దాడి చేశారు. ఈ కేసులో పోలీసులు అక్కడ చూడడానికి వచ్చిన వారిపై, సంబంధం లేని పెద్ద మనుషులపై సైతం అక్రమంగా కేసులు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో సంబంధం లేని సుమారు 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారని, ఇది సరైనది కాదన్నారు. వెంటనే ఈవిషయం పై సరైన విచారణ నిర్వహించి, కేసుతో సంబంధం లేని మిగతా వ్యక్తులను కేసు నుండి తొలగించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సానుకూలంగా స్పందిస్తూ, మంగళవారం అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, కేసు గురించి పూర్తిగా తెలుసుకొని, అనవసరంగా కేసులో ఇరికించిన వారి పేర్లను తొలగిస్తానని హామీ ఇచ్చారు.

# ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి ఇవి తప్పనిసరి

**నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో ప్రయాణించేందుకు కింద తెలుపబడిన కార్డులు తప్పని సరిగా చూపించాలని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టీ.జ్యోత్స్న తెలిపారు. మహిళలు,బాలికలు,ట్రాన్స్ జెండర్స్ తెలంగాణ ఆర్.టి.సి.ఎక్స్ ప్రెస్,పల్లెవెలుగు బస్సులలో ఈ క్రింద చూపిన గుర్తింపు కార్డు జిరాక్ష్ కాపిని చూపి ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ కార్డు,దివ్యాంగులకు లేదా సీనియర్ సిటిజెన్ లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు చూపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు చూపించాలన్నారు.పైన తెలుపబడిన కార్డులు లేదా డిజిటల్ కార్డు లను తమ తమ మొబైల్ ఫోన్ లో బస్సులో ప్రయాణం డ్యూటీలో సర్వీస్ కండక్టర్ లకు చూపించి ఆర్.టి.సి ఎక్స్ ప్రెస్,పల్లెవెలుగు బస్సులలో ఉచిత ప్రయాణం చేయవచ్చని తెలిపినారు.

# ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలి

**కిందిస్థాయి అధికారులను, సిబ్బందిని పంపించవద్దు**

**ఆదేశించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పంపించవద్దని, ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో జిల్లా అధికారుల హాజరును పరిశీలించేందుకు అటెండెన్స్ తీసుకోవాలని సూచించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 83 వినతులు అందగా వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. అయితే ప్రజావాణికి పలు శాఖల జిల్లా అధికారులు గైర్హాజర్ అయ్యారు. మరికొంత మంది తమ కింది స్థాయి అధికారులను పంపించారు. దీనిని గమనించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కావడం సమంజసం కాదన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ప్రజావాణిలో తప్పక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా అత్యవసరమైన పని ఉంటే, ముందుగానే తమ దృష్టికి తేవాలని సూచించారు. తమ అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్హాజర్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మెప్మా పీ.డీ రాజేందర్, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా ఆగస్టు 13 లోగా సిద్ధం చేయాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం, బ్యాండ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, నస్పూర్ మండల తహశీల్దార్ సంయుక్త ఆధ్వర్యంలో కుర్చీల ఏర్పాటు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ-ఉద్యానవన, అటవీ, ఐసిడిఎస్, పశుసంవర్ధక - మత్స్యశాఖ, వైద్య-ఆరోగ్య, భూభారతి, గ్రామీణాభివృద్ధి, విద్య-వయోజన విద్య, సంక్షేమశాఖలు, బ్యాంకర్స్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్-ఆర్థిక అక్షరాస్యత సంబంధించి ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. సందేశం రూపొందించడం కొరకు అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను ఆగస్టు 12 4 లోగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్చాలు, వేదిక తయారీ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడకలకు తప్పనిసరిగా హాజరు కావాలని, వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో డిచ్‌పల్లి లోని 7వ బెటాలియన్ 1995 బ్యాచ్ కానిస్టేబుళ్ళ సహకారంతో నిజామాబాదు నగరంలోని గుర్బాబాది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ జిల్లా చైర్ పర్సన్ జిల్కర్ విజయానంద్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో జీవితంలో దేనినైనా సాదించవచ్చున్నారు. డిచ్‌పల్లి 7వ పోలీసు బెటాలియన్ 1995 బ్యాచ్ కానిస్టేబుళ్ళు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, పి. రాఘవేందర్, డిచ్‌పల్లి 7వ బెటాలియన్ 1995 బ్యాచ్‌కానిస్టేబుళ్లు, గుత్పే కిరణ్, కైలాస్ పవర్, పాఠశాల ప్రధానోపాద్యాయుడుచిన్నయ్య స్వామి, ఉపాద్యాయురాలు శ్రీవాణి, లయన్స్ ప్రతినిధులు లావణ్య, జిల్కర్ నయన్ పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 12-08-2025


# నులి పురుగుల నివారణ మాత్రలు అందరికీ పంపిణీ చేయాలి

- వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలి
- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- బోర్గాం (పీ) ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



1 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బోర్గాం (పీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధికారులతో కలిసి పాఠశాలకు చెందిన బాలబాలికలకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., జిల్లాలో నాలుగు లక్షల మంది 1-19 వయస్సు కలిగిన బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడిలలో పిల్లలకు ఈ మాత్రలు వేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని విద్య, వైద్యారోగ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల ఎవరైనా తప్పిపోతే, ఈ నెల 18న మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పనిసరిగా వారికి ఆల్బెండజోల్ మాత్ర వేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఈ మాత్ర వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కాగా, విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలు తినే ముందు చేతులను చక్కగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. 1009 మంది విద్యార్థిని, విద్యార్థులు కొనసాగుతున్న బోర్గాం (పీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహణ గురించి ప్రజల్లో ఎంతో సదభిప్రాయం ఉందని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని కలెక్టర్ అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ఇంకనూ పెద్ద మొత్తంలో సదుపాయాలు కావాల్సి ఉన్న పక్షంలోనూ రాష్ట్ర స్థాయిలోని ఉన్నతాధికారులను సంప్రదించి సౌకర్యాల మెరుగుదలకు చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధన్పాల్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### 121 మందికి రూ.35,62,000ల విలువ గల చెక్కులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 121 మందికి రూ.35,62,000ల విలువ గల చెక్కులు అందించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు. ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని, లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి మంగళం పాడిందని అన్నారు మహిళకు 2500, తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భార్య శవంతో భర్త బైక్ ప్రయాణం

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ మధ్యప్రదేశ్ హైవేపై ఓ భర్త విషాద భరిత బైక్ ప్రయాణం సాగింది. బైక్‌పై వెళ్లుతుండగా ఈ దారిలోనే అంతకు ముందు తన వెనుక కూర్చున్న భార్యను డియోలాపార్ వద్ద ఓ ట్రక్కు వచ్చి వేగంగా ఢీకొంది. దీనితో ఆమె కింద పడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడింది. ఆసుపత్రికి తరలించేందుకు ఏ వాహనం ఆగలేదు. తరువాత ఈ మహిళ చనిపోవడంతో ఇక చేసేది లేక ఈ వ్యక్తి తన భార్య శవాన్ని బైక్‌కు తాడుతో కట్టేసి ఈ హైవే మీదుగానే తన ఇంటికి బయలుదేరాడు. సంబంధిత వీడియో దృశ్యాలు వెలుగులోకి రావడంతో అంతా ఈ భర్త మానసిక క్షోభ పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 36 సంవత్సరాల ఈ వ్యక్తిని అమిత్ బుర్రా యాదవ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ దంపతులు నాగ్‌పూర్ సమీపంలోని లోనారాలో ఉంటున్నారు. భార్య గ్యాయర్షీయాదవ్ ను తీసుకుని మధ్యప్రదేశ్‌లోని కరణ్‌పూర్‌కు వెళ్లుతుండగా ట్రక్కు ఆమెకు యమపాశం కాగా , ఆయనకు తీరని వ్యధల కూపం మిగిల్చింది. జాతీయ రహదారిపై క్షతగాత్రురాలికి చికిత్స ఏర్పాట్లు లేని వైనం ఇప్పుడు కేంద్ర హైవేల మంత్రి గడ్కరీ ప్రాతినిధ్యం వహించే నాగ్‌పూర్ కేంద్రంగానే వెలుగులోకి వచ్చింది. వేగం గురించి ఆలోచించే అధికారులు మనిషి ప్రాణం పట్ల శ్రద్ధ వహించకపోవడం ఇప్పుడు ప్రశ్నలకు దారితీసింది.

## 1-19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండజోల్ తప్పనిసరి

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నగూడూరు మండల కేంద్రంలోని KGBV బాలికల వసతి గృహంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి యాకయ్య, మెడికల్ ఆఫీసర్ డా. ప్రవీణ్ ఆధ్వర్యంలో బాలికలకు మాత్రలు మింగించారు. డా. ప్రవీణ్ మాట్లాడుతూ "మండలంలోని 30 అంగన్వాడీ కేంద్రాలు, 13 పాఠశాలల్లో ఉన్న మొత్తం 1,628 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశాం. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలిక తప్పనిసరిగా ఈ మాత్రలు మింగాలి" అన్నారు. అన్ని కేంద్రాల్లో 100% హాజరు సాధించేందుకు టీచర్లు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ హెచ్.ఎం., టీచర్లు, ఎం.ఎల్.హెచ్.పీ. సుమలత, ఏ.ఎన్.ఎం.లు, వనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉర్దూ ఘర్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తాం...

### గ్రేవ్ యార్డ్ కు 10లక్షల నిధులు మంజూరు చేస్తాం... ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో శిథిలావస్థలో,నిరుపయోగంగా ఉన్న ఉర్దూ ఘర్ ని కూల్చేసి నూతన భవనం నిర్మాణానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.సోమవారం బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్ ను అయన పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన ఉర్దూ ఘర్ భవనం గురించి కమిటీ సభ్యులతో మాట్లాడారు.నూతన భవన నిర్మాణం విషయం గురించి డిప్యూటీ ఇంజనీర్ తో మాట్లాడారు.నూతన భవనంతో పాటు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాకాసి పేట్ లో గల ముస్లిం స్మశాన వాటి కను పరిశీలించి దారి నిర్మాణానికి 10 లక్షల రూపా యలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మాతో, తహసిల్దార్ విట్టల్, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## బోర్గాం (పీ)లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / మోపాల్



మోపాల్ మండలం బోర్గాం (పీ) గ్రామంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ (పల్లె దవాఖాన), శాఖా గ్రంథాలయం, సొసైటీ ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీస్తూ, రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్.సీ చెకప్ లు, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సదివినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవా కార్యక్రమాల గురించి ముందస్తుగానే ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ, ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలని అన్నారు. కాగా, హెల్త్ సెంటర్ కు నూతన భవనం మంజూరైనందున, త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ హెల్త్ సెంటర్ పక్కనే నిర్వహిస్తున్న శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. తాత్కాలిక భవనంలో ఇరుకిరుకు గదులలో లైబ్రరీ కొనసాగుతుండడాన్ని గమనించి, సమీపంలోనే మరో భవనంలో దీనిని మార్చాలని, పాఠకులకు అనువుగా ఉండేలా చూడాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఆదేశించారు. లైబ్రరీలో సమయ పాలన విధిగా పాటించాలని, అన్ని రకాల పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల స్టాక్ పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి కొరత ఏర్పడలేదని సొసైటీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును అందరికీ కనిపించేలా ఎరువుల విక్రయ కేంద్రాల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

## శివాలయంలో పూజాలు నిర్వహించిన తహసీల్దార్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



శ్రావణ సోమవారం సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివునికి అత్యంత ప్రీతికరమైన సోమవారం రోజున భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బోధన్ తహసీల్దార్ విట్ఠల్ పూజా కార్యక్రమాల లో పాల్గొన్నారు.ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల కొరకు తహసిల్దార్ విట్ఠల్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## "ఘనంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్ పుట్టినరోజు వేడుకలు"

### గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించిన టీఎన్జీవోస్ జిల్లా సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టిఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా టీఎన్జీవో బాధ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, శ్రేయోభిలాషులు సుమన్ ను శాలువాతో సత్కరించి, ఫ్లవర్ బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో శాలువ, గజమాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. టీఎన్జీవో జిల్లా పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతరం టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల పక్షాన వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు ఈ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, దినేష్ బాబు, అన్ని యూనిట్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




## ఆర్‌జిపిఆర్ఎస్ అనేది రాజీవ్ గాంధీ తీసుకున్న ఒక సృజనాత్మక నిర్ణయం

### రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అనేది రాజీవ్ గాంధీ తీసుకున్న ఒక సృజనాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాకర్, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అనేది రాజీవ్ గాంధీ తీసుకున్న ఒక సృజనాత్మక నిర్ణయమని, గ్రామాలలో పంచాయతీలకు అధికారం ఇచ్చినప్పుడే నేరుగా నిధులను కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు మున్సిపాలిటీలకు అందించినప్పుడే దేశంలో అభివృద్ధి జరుగుతుందని భావించిన రాజీవ్ గాంధీ గారు పంచాయతీరాజ్ సంఘటన వ్యవస్థను అభివృద్ధి చేయడం జరిగిందని, తద్వారా దేశ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని ఆయన అన్నారు. ఆర్టికల్ 72,73 రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలాకే హక్కులు కల్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. మహోన్నత వ్యక్తులైన మహాత్మా గాంధీ, రాజీవ్ గాంధీ ల స్ఫూర్తితో ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది అని, అదేవిధంగా రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలు ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని ఎవరి వాటా ఎంతో వారికి అది చెందాలి అనే ఆలోచనతో బీసీ రిజర్వేషన్ చేపట్టే విధంగా కృషి చేశారని జరిగిందని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు గ్రామస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని, తద్వారా వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త స్థానికంగా గెలిచినప్పుడు పార్టీ బలోపేతం అవుతుందని గుర్తుంచుకోవాలని తాహేర్ బిన్ హందాన్ అన్నారు. శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన ద్వారా గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ ప్రజల వద్దకే వెళ్తూ వారికి కావాల్సిన అవసరాలు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలు ఇస్తున్న కూడా ప్రజల్లోకి వాటికి తీసుకువెళ్లలేక పోతున్నాం కావున ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మన పైన ఉందని, కావున అందరూ పార్టీ బలోపేతానికి పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి మోత్కురి నవీన్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, ఇందుర్ శేఖర్, వెంకటేశ్వర పటేల్, ఇట్టం జీవన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేంద్ర ప్రసాద్, వివిధ మండలాల అధ్యక్షులు బోదిరే స్వామి, ముత్యం రెడ్డి, లక్ష్మణ్, షహీద్, సాయిరెడ్డి, చిన్న బాలరాజు, విజయ్, భూమేష్ రెడ్డి, మహిపాల్, రవి ప్రకాశ్, మాజీ జెడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీ లు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-08-2025)_times of varha main (13-2).qxd 8/12/2025 6:39 AM Page 7



# 'కెసిఆర్ కుటుంబం త్వరలో జైలుకే'

- గత ప్రభుత్వంలో ప్రతి పథకంలో అవినీతి
- బండి సంజయ్, అరవింద్, ఈటెల 42% బీసీ రిజర్వేషన్ కు వ్యతిరేకమా, అనుకూలమా..?
- బీసీ నినాదం ఎత్తుకొని రోడ్ల పై ధర్నాలు చేస్తున్న కవితకు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా..?
- బిజెపి పాలిస్తున్న 15 రాష్ట్రాలలో సన్నబియ్యం పథకం ఎందుకు పెట్టలేదు..?
- నల్లవెల్లి గ్రామానికి సబ్ స్టేషన్, ఎస్బిఐ బ్యాంకు, ఏర్పాటు చేస్తా
- ప్రాథమిక సహకార నూతన భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఇందల్వాయి



గత ప్రభుత్వంలో కెసిఆర్ చేపట్టిన పథకాలు అన్నింటిలో అవినీతి ఉందని, కెసిఆర్ కుటుంబం అంతా త్వరలో జైలుకు వెళుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘ భవనాన్ని సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం కేసీఆర్ ఆయంలో అప్పుల పాలు చేసిందని, వారు ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో అవినీతి జరిగిందని, ప్రతి పథకంలో ఎంక్వయిరీ జరుగుతుందని అన్నారు. త్వరలో కేసీఆర్ కుటుంబం జైలుకు వెళుతుందని, టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుంద న్నారు. అందులో ఉన్న నాయకులు బిజెపి, కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ఇక ఎమ్మెల్సీ కవిత బీసీ నినాదం ఎత్తుకొని రోడ్ల పైన ధర్నాలు చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు, కవిత, కెసిఆర్ కలిసి రాష్ట్రాన్ని దోచుకున్నారని తెలిపారు. బిజెపి పాలిస్తున్న 15 రాష్ట్రాలలో సన్నబియ్యం పథకం లేదని, మరి బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో సన్న బియ్యం పథకం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. బీజేపీ ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, ఈటెల 42 శాతం బీసీ రిజర్వేషన్ కు అనుకూలమా, వ్యతిరేకమా బీసీ లకు చెప్పాలని సవాల్ చేశారు. బీసీలో ఉండి బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి వాళ్లు గ్రామాల్లోకి వస్తే బీసీ రిజర్వేషన్ కు అనుకూలమా.. వ్యతిరేకమా అని నిలదీయండని సూచించారు. ఒక్క పేదవాడికి కూడా ఒక ఎకరం భూమి గానీ, ఇల్లు కూడా గాని, ఇవ్వలేదని అన్నారు. ప్రజలను మభ్యపెడుతూ వారి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు తెలియజేయాలని, ప్రతి ఒక్క కార్యకర్తపై బాధ్యత ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 19 నెలల్లోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత 200 యూనిట్ల విద్యుత్, సన్న బియ్యం, రైతు భరోసా, బోనస్, ఉచిత బస్సు ప్రయాణం, 500 కే వంట గ్యాస్, 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీకి అద్దె బస్సులు, సోలార్ ప్లాంట్ వంటి పథకాలు మహిళ కోసం ఏర్పాటు చేసిందని అన్నారు. నల్లవెల్లి గ్రామంలో ఇప్పటివరకు సిసి రోడ్లు, బ్రిడ్జ్ సాంక్షన్, చెక్ డ్యాములు, ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలంటే ఇంకో 50 వరకు కేటాయిస్తానని అన్నారు. నల్లవెల్లి గ్రామంలో మూడు సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఇస్తామని అన్నారు. అదేవిధంగా స్థలం లేని వారికి 75 గజాల స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇస్తామన్నారు. నల్లవెల్లి గ్రామస్తులు నాపైన ఎంతో అభిమానంగా ఉన్నందుకు చాలా సంతోషమని, నల్లవెల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలలో ఉన్న మహిళలు అకస్మాత్తుగా మరణిస్తే రెండు లక్షల బీమా ఇచ్చామని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేసిందని మన తెలంగాణ నుంచి గల్ఫ్ వెళ్లిన వారికి ప్రవాసి ప్రజావాణి ఏర్పాటుచేసి గల్ఫ్ లో కష్టాలు ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సహాయం అందిస్తుందని అన్నారు. ప్రజల పక్షాన పక్షాన పేదల పక్షాన ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నల్లవెల్లి గ్రామానికి సబ్ స్టేషన్, ఎస్బిఐ బ్యాంకు, ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళా సంఘాలకు 10 లక్షలతో భవనం కట్టిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. నల్లవెల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, మీ అభిమానం నాపై ఇలాగే ఉండాలని ఆయన కోరారు. అనంతరం నల్లవెల్లిలోని ఎల్లమ్మ మందిరానికి శంకుస్థాపన చేశారు. అలాగే తాండాలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, నల్లవెల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డిచ్పల్లి బ్లాక్ కాంగ్రెస్ కొనసాని శ్రీనివాస్, డిచ్పల్లి సొసైటీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్, నల్లవెల్లి సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేలాది మందితో ఇందిరా పార్క్ వద్ద పెన్షనర్ల ధర్నా

**ధర్నాలో పాల్గొన్న జిల్లా నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రాష్ట్రవ్యాప్తంగా నున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఇందిరా పార్క్ హైదరాబాద్ వద్ద పెన్షనర్లు వేలాది మందితో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. నిజామాబాద్ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది పాల్గొన్నారు. సిర్ప లింగయ్య పెన్షనర్లపై పాడిన పాటలు ఇందిరా పార్క్ వద్దనున్న పెన్షనర్లు అలరించాయి. జేఏసీ నాయకులు ఏలూరు శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్లు కే. లక్ష్మయ్య, పాలకుర్తి కృష్ణమూర్తి తదితరుల నేతృత్వంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు పెన్షనర్ల ధర్నా జరిగింది. నగదు రహిత వైద్యం, పేడ్డింగ్ డీఏ ల విడుదల, పే రివిజన్ కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని 40% ఫిట్మెంట్తో అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ మహా ధర్నా జరిగింది. ఈ ధర్నాలో నిజామాబాదు నుంచి ఆల్ పెన్షనర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిజామాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ శిర్ప హనుమాన్లు, జార్జ్, లావు వీరయ్య పురుషోత్తం, సాంబశివరావు, బన్సీలాల్, మదన్మోహన్, తదితరుల నేతృత్వంలో ధర్నాకు హాజరయ్యారు.

## రోడ్డు ఆక్రమణలపై మంగల్పహాడ్ గ్రామస్తుల ఫిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలం, మంగల్పహాడ్లో రోడ్డు ఆక్రమణలు పెరిగిపోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టరేట్కు వచ్చి ఫిర్యాదు చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కొందరు ఇంటి యజమానులు తమ ఇళ్ల ముందు ర్యాంపులు నిర్మించి రోడ్డులో సగభాగం వరకు ఆక్రమిం చుకున్నారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ...ఇలాంటి ఆక్రమణల వల్ల రోడ్లు ఇరుకుగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కార్లు వంటి పెద్ద వాహనాలు వెళ్లాలంటే చాలా కష్టమవుతుందని, కొన్ని వీధుల్లో ద్విచక్ర వాహనదారులు పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆరోపించారు. అధికారులు వెంటనే ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని,రోడ్లు, పంచాయతీ స్థలాలను పరిరక్షించాలని గ్రామస్తులు కోరారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి,ఆక్రమణలు నిజమని తేలితే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఎడపల్లిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం..

**7,342 మంది పిల్లలకు మాత్రల పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఎడపల్లి మండలంలో నులిపురుగుల నివారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్వాడీ కేంద్రాల్లో 1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులందరికీ మాత్రలు అందించారు. మండల వ్యాప్తంగా మొత్తం 7,831 మంది పిల్లలకు గాను, 7,342 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. మిగిలిన పిల్లలకు మాప్ అప్ డే రోజున మాత్రలు వేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించి,వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఎడపల్లిలోని ఉర్దూ మీడియం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు, మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి, సూపర్ వైజర్లు దేవేందర్, రాజేశ్వర్, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు,ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి శివారులో ఇస్కాన్కు నాలుగు ఎకరాల భూమి కేటాయింపు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



బోధన్ ప్రాంతంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్)కు నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించ నున్నట్లు బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి సోమవారం ప్రకటించారు. ఎడపల్లి శివారులోని ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీకి చెందిన ఈ స్థలాన్ని ఇస్కాన్ సంస్థకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎడపల్లి శివారులోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ స్థలాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ భూమిలో ఇస్కాన్ సంస్థ పేద విద్యార్థులకు ఉచిత భోజనం, విద్య, వృద్ధాశ్రమం వంటి పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. భూ కేటాయింపు ప్రక్రియ ఈ భూమి కేటాయింపు గురించి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే భూ కేటాయింపు పత్రాలను అందజేస్తామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా ఈభూమిని కేటాయించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలతో బోధన్ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతుందని, స్థానికులు కూడా ఈ మంచి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు శ్రీకాంత్, నరసింహారెడ్డి,సుచిత్రతో పాటు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, రైతు సమన్వయ సభ్యుడు గడుగు గంగాధర్, బిల్లా రామ్మోహన్, ఎల్లయ్యయాదవ్, మల్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్షిప్లో రవి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల రవి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల వరంగల్ లో జరిగిన సబ్ జూనియర్ అండ్ క్యాడేట్స్ పోటీలలో భాగంగా జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించగా వారిలో నుంచి రవి హైస్కూల్ కు చెందిన 32 మంది జూడోకాన్లు రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు. అయితే ఇందులో ఎం. రాఖీ సిల్వర్ మెడల్, డి. వరుణ్ బ్రాంజ్ మెడల్, ఈ. కీర్తన బ్రాంజ్ మెడల్, డి. అంజలి బ్రాంజ్ మెడల్, కె. రిషిత బ్రాంజ్ మెడల్ సాధించారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన వారిలో అత్యధికంగా రవి హైస్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించడం గమనార్హం. ఈ సందర్భంగా కాటిపల్లి రవీందర్ రెడ్డి విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్ కే. ఎమ్. మహేందర్ రెడ్డి, కరస్పాండెంట్ కాటిపల్లి సరళ మహేందర్ రెడ్డి, సెక్రటరీ ఏ. శ్యాం కుమార్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని క్రీడలలో తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. శ్రీకాంత్, బిందు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / తొర్లికొండ



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండలో విద్యార్థిని విద్యార్థులకు కేరళ రాష్ట్రానికి చెందిన యు.ఎస్.ఏ ఎన్ఆర్ఐ ఆనందవల్లి 100 స్పోర్ట్స్ టి షర్ట్స్ ను వారి తండ్రి పేరు పై వి. పి ఉన్నితన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగామోహన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూడేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు రూ.25000ల విలువ గల 100 క్రీడా దుస్తులను ఆనందవల్లి పాఠశాలకు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గత సంవత్సరం రూ.45000ల విలువ గల 200 టీ షర్టులను, పదవ తరగతి విద్యార్థులకు 25000 రూపాయలు స్టడీ చేర్స్ అందించారని గుర్తు చేశారు. టీ షర్ట్స్ కలర్ ఫుల్ గా ఉండడం వలన పిల్లలందరూ కూడా సౌకర్యవంతంగా ఉంటుందని, నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు దుస్తులను అందజేశారు. తను అక్కడ కష్టపడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక మంచి విద్య అందించాలని దృఢ సంకల్పంతో, పెద్ద మనసుతో మా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ వారు ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాఠశాల తరఫున, గ్రామ అభివృద్ధి కమిటీ తరఫున కోరుకుంటున్నాం అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగా జమున మాట్లాడుతూ తొర్లికొండ పాఠశాల విద్యార్థులకు క్రీడ దుస్తులను అందించినందుకు ఆనందవల్లి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు స్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందం సాయిలు, రామకృష్ణ, గంగాధర్, నరసింహారావు, సునీత, కృష్ణ, పల్లె గంగాధర్, గౌతమి, ఓఎస్ శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముర్కి కాలువలో పడి వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మురికి కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు. మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూర్ మండలం బోర్గాం గ్రామానికి చెందిన 44 సంవత్సరాలు వయస్సు కలిగిన సంగేవార్ ప్రకాష్ అనే వ్యక్తి ,ఆగస్టు 10. 2025 న రాత్రి 11.00 గంటలకు మూత్ర విసర్జనకు ఇంటిలోనుండిబయటకు వచ్చి తిరిగి ఇంటిలోకి వెలుచుండగా, ఇంటిముందున్న మురికికాలువలో కాలుజారి పడిగా,అతని భార్య సంగేవార్ లక్ష్మి గమనించి మురికి కాలువ నుండి లేపి, చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెల్లి చేర్పించగా, చికిత్స పొందుతూ ఆగస్టు 11.2025 తెల్లవారు జామున 3.00 గంటలకు మృతి చెందాడని, మృతుని భార్య సంగేవార్ లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

## పరామర్శించి ధైర్యం నింపిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సోమవారం బీర్కూర్ మండలం చించోలి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బసలింగాన్ని పరామర్శించారు. ఇటీవల ఆయనకు గాయాలు కావడంతో ఇంటికే వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయనతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. తరువాత కిష్టాపూర్ గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే, అక్కడి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండు పెద్ద సాయిలు కూతురు ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకొని, వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పి, తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 12-08-2025
8

# ఎన్నికల కమిషన్‌కి భాద్యతలు గుర్తు చేస్తే దేశ ద్రోహులు అవుతామా ?

- సత్యం శ్రీరంగం సూటి ప్రశ్న!
- దేశంలోని పలు రాష్టాలలో ఎన్నికల సంఘం (ఈసీ) తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడింది -
- రాహుల్ గాంధీ చేసే ఓట్ చోరీ పోరాటంలో యువత, ప్రజలు భాగస్వామ్యం కావాలి..
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



ఎన్నికల కమిషన్ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా, లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ " ఓట్ చోరీ " ప్రజా ఉద్యమానికి మద్దతుగా గాంధీ భవన్ లో పత్రిక సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాక్ష్యాధారాలతో సహా ప్రతిపక్ష నేత చెప్పిన భారత ఎన్నికల సంఘం మాత్రం రాహుల్ గాంధీపై ఒక రాజకీయ పార్టీల అనుమానాల్ని వ్యక్తం చేస్తుంది అని అన్నారు. సుమోటోగా తీసుకోవాల్సిందిపోయి, లిఖిత పూర్వక ఫిర్యాదుతో పాటు ఆధారాలు సమర్పించమంటుంది అని, ఇక్కడే ఈసీ నిబద్ధతపై దేశ ప్రజల్లో అనుమానాలు కలిగిస్తున్నాయి అన్నారు. రాహుల్ గాంధీ, ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఓట్ల దొంగతనానికి ఆధారాలు ఇచ్చారు, అంకెలతో సహా సాక్ష్యాధారాలను జాతిముందుంచారని అన్నారు. ఆధారాలు ఇవ్వడానికి వేరే మార్గం ఏమిటి? దేశం మొత్తం ఓటర్ల జాబితాను స్కాన్ చేస్తూ, ఎన్నికల కమిషన్ కు ఆధారాలు ఇస్తూ ఉంటే, ఎన్నికల కమిషన్ పని ఏమిటి? ఎన్నికల కమిషన్ తన బాధ్యతను నిర్వర్తించాలి అని అన్నారు. ఓ వైపు ప్రజల్లో, ప్రధాన రాజకీయ పక్షాలలో ఎన్నికల ప్రక్రియపై, అది నిర్వహించే సంస్థపై అనేక అనుమానాలు ఉన్నపుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీదే అని అన్నారు. ప్రజా సామ్య వ్యవస్థలో ఓటు అనేది చాల ముఖ్యమైనది అలాంటి ఓటుని కూడా ఈ బీజేపీ పాలనలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి కూడా లేదు అని కళ్ళకి కట్టినట్టుగా రాహుల్ గాంధీ, ప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది అన్నారు. రాజ్యాంగం గొప్ప పత్రం అయినప్పటికీ, దాని విజయం దానిని అమలు చేసే వారి ఉద్దేశాలు, చర్యలపై ఆధారపడి ఉంటుందని అంబేద్కర్ విశ్వసించారు. వారు దానిని దుర్వినియోగం చేసినా లేదా నిర్లక్ష్యం చేసినా, రాజ్యాంగం బలహీనపడవచ్చు. 1949లో రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో, " రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు చేసేవారు చెడ్డవారైతే, అది చెడ్డదే అవుతుంది, రాజ్యాంగం ఎంత చెడ్డదైనా, దానిని అమలు చేసేవారు మంచివారైతే, అది మంచిదే అవుతుంది " అని ఆయన నొక్కి చెప్పారు అని అన్నారు. ఈ దేశంలో నియంతృతంగా పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ విధానాలను ఎండగడుతున్నాడు అని, భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేస్తుంటే, వ్యవస్థల్ని భ్రష్టు పట్టిస్తుంటే చూసి తట్టుకోలేక ప్రధాన ప్రతి పక్ష నాయకుడిగా ప్రశ్నిస్తున్నాడు, మిమ్మలిని ప్రశ్నిచడమే తప్పా? ఇది ఏవిధంగా న్యాయం, ఇది ఏవిధంగా ధర్మం? వందకి వంద శాతం మా ఆరోపణలో నిజం ఉంది అని అన్నారు. దేశంలోని పలు రాష్టాలలో ఎన్నికల సంఘం ఈసీ తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందన్నారు. దేశ వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు భారత దేశ పార్లమెంట్ లో ప్రధాన ప్రతి పక్ష నేతగా రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ చేస్తున్న అరాచకాలమీద దేశ వ్యాప్తంగా కూడా పోరాటానికి పిలుపుని ఇచ్చారు. దీనికి మద్దతుగా మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఈ పోరాటంలో మాతో చేరండి అని అన్నారు...

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి..

**వికలాంగులైనా మనోధైర్యంతో అత్యుత్తమ ప్రదర్శనతో కాంస్య పథకాలు సాధించడం ఆనందించదగ్గ విషయం... కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో వికలాంగుల క్రీడల విభాగంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించారు ఇందులో రన్నింగ్ లో పవన్ కళ్యాణ్ సిల్వర్ మెడల్ ..ప్రేమ్ కుమార్ కాంస్య పథకం అలాగే T37 విభాగంలో సురేందర్ కాంస్య పథకం.. టి20 విభాగంలో కె .ఆశిష్ కాంస్య పథకం సాధించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికలాంగుల అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం ఆనందించదగ్గ విషయమని.. తల్లిదండ్రులు కూడా క్రీడల విభాగంలో పిల్లల్ని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఇప్పటికే కూకట్పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్రీడలకు సంబంధించి షటిల్ కోర్టులు, ఇండోర్ స్టేడియంలు ఇలా ఏర్పాట్లు చేశామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.

**లయన్స్ క్లబ్ ఐత రమేష్ ఆధ్వర్యంలో..**

# విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సు, ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ లో ఐత రమేష్ ఆధ్వర్యంలో ఆనందబాగ్, మల్కాజిగిరి స్థానిక మాతృశ్రీ విద్యాలయ విద్యార్థుల అభివృద్ధికి ఊతమిచ్చే ఉద్దేశంతో ప్రేరణాత్మక శిక్షణా తరగతి, ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. 9వ, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకరు లయన్ శృతి రెడ్డి మోటివేషనల్ ట్రైనర్ విద్యార్థులకు లక్ష్యసాధన, సమయపాలన, స్వీయనమ్మకం, సానుకూల దృక్పథం వంటి అంశాలపై విలువైన విషయాలను వివరించారు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని క్లబ్ అధ్యక్షుడు లయన్ చంద్రమోహన్ నరేసేపల్లి, తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సందీప్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ పారడైస్ వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ తరగతిని ఎంతో ప్రేరణగా తీసుకున్నారని చెప్పారు...ఈ కార్యక్రమంలో లయన్ సుమన్ వేల్పుల, లయన్ కోలపల్లి, లయన్ ఐత రమేష్, లయన్ శ్రీధర్, చందన్, తదితరులున్నారు..

# గోరటి రమేష్‌ను బేషరతుగా విడుదల చేయాలి

- అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షావలి.
- అక్రమ అరెస్ట్ వెనుక ఆర్ఎస్ఎస్ ప్రోద్బలం ఉందనే అనుమానం.

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



సైబారాబాద్ ఈస్ట్ జోన్ పోలీస్ స్టేషన్ అదుపులో ఉన్న గోరేటి రమేష్ ను బేషరతుగా విడుదల చేయాలని అరుణోదయ సాంస్కృతిక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ షావలి నేడొక పత్రిక. ప్రఖటనలో డిమాండ్ చేశారు. షోషల్ మీడియాలో సోమవారం రోజు మఫ్టిలో వచ్చిన కొందరు పోలీసులు తనకు కొరియర్ పార్శిల్ వచ్చిందని చెప్పి, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తను నివసిస్తున్న ప్రాంతం నుండి అక్రమంగా తీసుకెళ్ళారని శోషల్ మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక పోలీసు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజా కవులను, కళాకారులను అక్రమంగా నిర్బంధించి, తమ అధికారాన్ని ఉపయోగించుకొని వారి గొంతును నొక్కె ప్రయత్నం చేయడం అణిచివేత చర్యలో బాగమేనని అన్నారు. పాలకుల ద్వంద్వ విధానాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించి, ప్రజా కవులు, కళాకారులకు నైతిక మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. మీకు కొరియర్ వచ్చిందని కాల్ చేసి, కిందికి రాగానే మేము సైబరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్.ఓ.టి. వరమని చెప్పి, కనీసం బట్టలు కూడా మార్చుకోనివ్వకుండా తీసుకెళ్లడాన్ని ఎలా చూడాలో? కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలే తెలియజేయాలని స్పష్టం చేశారు. నేడు ఆట, మాట, పాటల ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించదనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయల స్థానంలో ఉత్తర భారతదేశ సంస్కృతితో కబ్జా చేయడమే గాక, పొట్ట చేత పట్టుకొని వలస వచ్చిన మార్వాడి, గుజరాతి వాళ్ళలోని ఆర్ఎస్ఎస్ కు చెందిన కొందరు దళిత, బహుజనులపై సామూహిక దాడులకు, దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడడాన్ని ప్రతి పౌరుడు ఖండించాలని కోరారు. మార్వాడీల మీద తన గళాన్ని విప్పి, పాడినందుకే, ఆర్ఎస్ఎస్ ప్రోద్భలంతోనే పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనే అనుమానం ఉందనే సందేహాన్ని వ్యక్తం చేశారు. ఒక పాట ద్వారా కొందరు మార్వాడీల అరాచకాన్ని ఎత్తిచూపినందుకు ఏ నోటీస్ ఇవ్వకుండా, కనీసం అరెస్ట్ అని కూడ తెలుపకుండా రమేష్ ను పట్టుకెళ్ళడం ప్రజాస్వామ్య విలువలకే మాయనిమచ్చ అని అన్నారు. ఇప్పటికైన రమేష్ ను వదలిపెట్టాలని, లేదా కోర్టులో అయిన హాజరుపర్చాలని డిమాండ్ చేశారు...

**కోడి పుంజుకు కమ్మలు కుట్టించి.. మేడలో మద్యం సీసా తో..**

# ముత్యాలమ్మ తల్లి కి వినూత్న రీతిలో ఓ భక్తుడు మొక్కలు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కేసముద్రం మండల కేంద్రం లో కోడి పుంజుకు కమ్మలు కుట్టించి, మేడలో మద్యం బాటిల్ వేసి, మేళతాలాల ముత్యాలమ్మ తల్లికి ఒక భక్తుడు వెరైటీగా, వినూత్న రీతిలో మొక్కలు చెల్లించుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం స్టేషన్ లో జరిగిన ఈ సంఘటన వివరాల లోకి వెళ్ళితే కేసముద్రం గ్రామానికి చెందిన తోడేటి వెంకన్న ముత్యాలమ్మ బోనాల సందర్భంగా కోడి పుంజుకు కమ్మలు కుట్టించి, మేడలో మద్యం సీసా వేసాడు, అనంతరం దానిని మేళతాలాల మధ్య ఊరేగింపు గా తీసుకువెళ్లి అమ్మవారికి మొక్కు చెల్లించు కున్నాడు, భక్తులు అందరూ ఈ దృశ్యాన్ని ఆసక్తి గా తిలకించారు..

# ఘనంగా ఇలియాస్ భాయ్ పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



కామారెడ్డి జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు డాక్టర్ దుద్దాల అంజి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సయ్యద్ ఇలియాస్ అలీ పుట్టినరోజు వేడుకలు సోమవారం పి.ఎస్.ఆర్.లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అత్యంత సన్నిహితులు, ఆప్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. అంజి రెడ్డి, ఇలియాస్ భాయ్‌కు దండ, శాలువా వేసి సన్మానించి, కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో 13వ వార్డు యువనాయకుడు మొహమ్మద్ గౌస్, 19వ వార్డు యువనాయకుడు అతీక్, ఇబ్రహీంపేట్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు యుద్దిన్, మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ సమద్, ఇమ్రాన్, మోయిన్, బారి తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా జాతీయ నులి పురుగుల నివారణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




జాతీయ నులిపురుగుల నివారణ ప్రోగ్రాం కొయ్యగుట్ట పాఠశాల తాడుకోలు పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యుడు ఇమ్రాన్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ బాయి, సూపర్వైజర్ పాపా , ఎమ్ ఎల్ హెచ్ పి తిరు మలేష్, హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ కల్పన, దుర్గమని, ఆశా కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు శైలేష్ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ప్రేమ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



బిజెపి నాయకులు శైలేష్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిసిన లిజనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు వేముల మహేష్ , పులగం సుబ్బు , సాయి రామ్ , ఈ సాయి, తదితరులు పాల్గొన్నారు...

# దుర్గామాత ఆలయంలోని శివునికి పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు...

.టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీ శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో కొలువుదీరిన శివునికి శ్రావణ మూడవ సోమవారం సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. శివునికి జలాభిషేకం, పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, కుంకుమ, గంధం, కొబ్బరి నీళ్లతో, అభిషేకం చేపట్టి, బిల్వపత్రం, పుష్పం,దీపం ,ధూపం,సమర్పించి, హారతులు ఇచ్చారు. అర్చకులు సోమాజి శ్రీనివాస్ చారి మంత్రోచ్చారణాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు శ్రావణమాసం ప్రతి సోమవారం శివునికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. నాలుగవ సోమవారం అన్నాభిషేకం చేపట్టి మధ్యాహ్నం భక్తులకుఅన్నప్రసాద వితరణమహోత్సవం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.శ్రావణమాసం లో ప్రతి సోమవారం ఏడు గంటలకునిర్వహించేరుద్రాభిషేకంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, భక్తులు,అందరూ సకాలంలో హాజరై శివపార్వతుల కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబిలి పూర్ యశోదు రాజు తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు సంగీతం విజయకుమార్, మంద గొల్ల బాగన్న యాదవ్, గంధం సాయిలు, తోపాటు భక్తులు కృష్ణవేణి ,నమ్రత, బి. రాకేష్, సాయి కృష్ణ యాదవ్, ధీరజ్ యాదవ్ తోపాటు తదితరులున్నారు.



# బోర్లంలో ఘనంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి బర్త్డే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బోర్లం గ్రామంలో బాన్స్వాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్,మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్ రెడ్డి బర్త్డే సందర్భంగా వారి నివాసంలో జరిగిన బర్త్డే వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శాలువాలు, పూలమాలలు, వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకులు. ఈ బర్త్డే వేడుకల కార్యక్రమంలో ఎం. నర్సింలు, పెద్దపట్లోళ్ల పర్వారెడ్డి, రాజేశ్వర్ గౌడ్,గోపన్ పల్లి సాయిలు, సతీష్ గౌడ్, మన్నే చిన్న సాయిలు, మంద శ్రీనివాస్, సయ్యద్ జలీల్, పుట్టి లక్ష్మణ్, శివ రాజులు సార్, జంగం సాయిలు, మన్నే రమేష్, డాక్టర్ సాయిలు, సయ్యద్ మేహరాజ్, సునుగురు సత్యం, మంగలి భాస్కర్, కల్లూరి రాజారామ్, సయ్యద్ అమీన్, మన్నే నాగభూషణం, జోగోళ్ళ మోహన్, మన్నె సురే ష్ ,పోతు రాజు, సాయిలు, హైమద్, ఫుల్కాంటి గంగారం,మోచి గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999